శుక్రవారం । 5 । జనవరి । 2024



ఇంటి నుంచే అంధుల ఓటు
అంధులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం ఎన్నికల సంఘం కల్పిస్తున్నట్లు డీఆర్‌ఓ ఆర్. శ్రీలత వెల్లడించారు.
- 8లో..



ఏసీబీ వలలో దర్శి ఎస్సై
ఓ హత్య కేసులో రౌడీషీట్ తొలగించేందుకు రూ.20 వేలు లంచం తీసుకుంటూ దర్శి ఎస్సై రామకృష్ణ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.
- 8లో..

గరిష్టం/కనిష్టం
29/22.5

వాతావరణం
పొగమంచు అధికంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

రేపు హాకీ జూనియర్ జిల్లా జట్టు ఎంపిక

ఒంగోలు: జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలుర జట్టు ఎంపిక ఈ నెల 6న స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎ.సుందరరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2005 జనవరి 1వ తేదీ తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులని, ఆసక్తి ఉన్న వారు ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రం తీసుకురావాలన్నారు. ఎంపికైన క్రీడా జట్టు ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. పూర్తి వివరాలకు 7569872979, 9666067764 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆర్టీసీ గిఫ్ట్ స్కీం విజేతలు



లక్కీ డ్రా నిర్వహిస్తున్న ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసులు


ఒంగోలు: ఒంగోలు ఆర్టీసీ డిపో పరిధిలో నాలుగు రూట్లలో ఆర్టీసీ ప్రవేశపెట్టిన గిఫ్ట్ స్కీం విజేతలను ఆర్టీసీ ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు గురువారం ప్రకటించారు. తాళ్లూరు, పొందూరు, గుండాయపాలెం, కొణిజేడు రూట్లలో ఈ స్కీమును ఇటీవల ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా తొలి 15 రోజులు పూర్తి కావడంతో శుక్రవారం లక్కీ డ్రా కూపన్ తీశారు. పొందూరు రూట్‌కు సంబంధించి మద్దిపాడుకు చెందిన ఎం.సంజీవరావు, కొణిజేడు రూటులో కందులూరుకు చెందిన గండి దివ్య, గుండాయపాలెం మార్గంలో ఉలిచి వాసి కోటేశ్వరి, తాళ్లూరు రూట్‌లో చిరంజీవి గిఫ్ట్ స్కీంలకు ఎంపికైనట్లు డిపో మేనేజర్ ప్రకటించారు. ఈ గిఫ్ట్ స్కీంను డిపో మేనేజర్ డి.శ్రీనివాసులు, సహాయ మేనేజర్ సయానాబేగం, సీఎంఆర్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌కుమార్ సమక్షంలో లక్కీడ్రా ద్వారా ఎంపికచేశారు. ఎంపిక చేసిన వారికి సీఎంఆర్ వారు బహుమతులను డిపో మేనేజర్‌కు అందించారు. విజేతలు ఒంగోలు డిపో మేనేజర్ కార్యాలయాన్ని సంప్రదించి బహుమతులు పొందాలని సూచించారు.

ఓటు హక్కు వినియోగంలో బాధ్యత అవసరం

ఒంగోలు: యువత ఓటు హక్కు నమోదు చేసుకోవడంతో పాటు వినియోగంలోనూ బాధ్యత అవసరమని సుపరిపాలన వేదిక జిల్లా అధ్యక్షుడు మాగులూరి నాగేశ్వరరావు విజ్ఞప్తిచేశారు. స్థానిక ఆంధ్రకేసరి విద్యాకేంద్రంలో సుపరిపాలన వేదిక, ఎన్నికల నిఘా వేదిక సంయుక్తంగా గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఫారం- 6 ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదుచేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ఓటు వినియోగించుకోవడంతో పాటు ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఓటు ఔన్నత్యాన్ని గుర్తించి వివరించి అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఉపాధ్యక్షుడు డాక్టర్ కంచర్ల సుబ్బారావు, డాక్టర్ షాకీర్, ఎంవీ శేషయ్య, సాయిబాబు, చక్కా రంగనాథం, నాగభూషణం, కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, లెక్చరర్ విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు మాట్లాడారు.

ఓటు మాటలు చెప్పడం చంద్రబాబుకే చెల్లు. సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో మరోసారి గారడీకి చంద్రబాబు సిద్ధమయ్యారు. అధికారంలో ఉన్న 14 ఏళ్లు పశ్చిమ ప్రకాశంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి.. అభివృద్ధికి తిలోదకాలు వదిలేశారు. అధికారం కోసం అలివి కాని హామీలు ఇవ్వడం.. ఆనక తూచ్ అనడం బాబుకే సాధ్యం. 2014 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కటీ చెల్లలేదు. వైఎస్సార్‌సీపీ బలంగా ఉందన్న అక్కసుతో ఈ ప్రాంతంపై శీతకన్ను వేశారు. కిడ్నీ బాధితులను గాలికొదిలేశారు. వెలిగొండకు నిధులు విదల్చలేదు. చిన్నరోగ మొచ్చినా పక్క జిల్లాలకు పరుగెత్తాల్సిన దుస్థితి. తాగు,సాగు నీటికి అన్నదాతలు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఇటువైపు కన్నెత్తి చూడని ఆయన ఎన్నికల వేళ ఓటు కోసం వస్తున్నాడంటూ ఈ ప్రాంత ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.

బాబు గారడీ.. మళ్లీ రెడీ!



నాడు చెల్లని హామీలు..! నేడు ఎన్నెన్నో..!!

- 14 ఏళ్ల బాబు పాలనలో దగాపడిన పశ్చిమ ప్రకాశం
- 2014 నుంచి 18 వరకూ కన్నెత్తి చూడని వైనం
- వెలుగొండను గాలికొదిలేసిన ఘనత బాబుదే
- ఆ ఐదేళ్లలో ఖర్చు చేసింది రూ. 600 కోట్లు మాత్రమే
- వైద్యం సంగతి సరేసరి

అభివృద్ధి పరుగు

- వైఎస్సార్‌సీపీ పాలనలో మెడికల్ హబ్‌గా మార్కాపురం
- రూ.5,950 కోట్లు వ్యయంతో చకచకా వెలిగొండ పనులు
- రూ. 475 కోట్లతో మెడికల్ కాలేజీ మంజూరు
- మార్కాపురం జిల్లా వైద్యశాలకు మహర్దశ
- కిడ్నీ బాధితుల కోసం ప్రత్యేక దృష్టి

సాక్షి ప్రతినిధి, ఒంగోలు : పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలంటే చంద్రబాబుకు ముందు నుంచి చిన్నచూపు. తాగునీటికి, సాగునీటికి రైతులు, ప్రజలు అవస్థలు పడుతున్నా కనీసం పట్టించుకున్న దాఖలాల్లేవు. అధికారంలో ఉన్న ఐదేళ్లు పశ్చిమ ప్రకాశం వైపు చంద్రబాబు కన్నెత్తి చూడలేదు. డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణానికి రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, పొదిలి పెద్ద చెరువుకు సాగర్ నీటి సరఫరా, వైద్యశాల అభివృద్ధిపై ఎమ్మెల్యేలు అడిగినా వారిపై కన్నెర్రచేశారు. ఆయన పాలనలో ఈ ప్రాంతమంతా దుర్భిక్షంగా మారింది. 2019లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంతో పాటు, మార్కాపురానికి రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీ మంజూరు చేయడం, రూ.720 కోట్లతో వెలిగొండ ప్రాజెక్టు నీటిని అన్నీ గ్రామాలకు అందించే ఇన్‌టెక్ వెల్ ప్రాజెక్టు పనులు ప్రారంభించడం, జిల్లా వైద్యశాలలో అభివృద్ధితో పాటు, ఏడుగురు ఉన్న డాక్టర్ పోస్టులను 34 మందికి పెంచారు. 100 బెడ్లను 330 బెడ్ల స్థాయికి పెంచడంతో ఇప్పుడిప్పుడే పశ్చిమ ప్రకాశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది.

బాబు హయాం అంతా దగా..

ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లో శాశ్వతంగా కరువు నివారించే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంపై నిర్లక్ష్యం చూపారు. అరకొరగా విదిల్చిన నిధులను సిబ్బంది జీతాలు, కాంట్రాక్టర్ స్వాహాకు సరిపోయాయన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో ఉన్నప్పుడు సీఎం హోదాలో జిల్లాకు ఐదు సార్లు వచ్చిన చంద్రబాబు పశ్చిమ ప్రకాశంపై కన్నెత్తి చూడలేదు. ప్రతిసారి ఉమ్మడి జిల్లాలోని ఒంగోలు చీమకుర్తి, అద్దంకి, చీరాల తదితర ప్రాంతాలకు వచ్చి వెళ్లారు. ఆ సమయంలో వెలిగొండపై ఆర్భాటపు ప్రకటనలు చేసి వెళ్లేవారు. పశ్చిమ ప్రకాశాన్ని టీడీపీ అభివృద్ధి చేసిందంటూ టీడీపీ నేతలు చేస్తున్న ప్రకటనలు చూసి స్థానికులు సైతం ఆశ్చర్యపోతున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైఎస్సార్ సీపీ నుంచి గెలుపొందిన గిద్దలూరు, యర్రగొండపాలెం ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అభివృద్ధి పరుగు..

నాలుగున్నరేళ్ల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధికి రూ.1525 కోట్లు కేటాయించడంతో పనులు వివిధ దశల్లో ఉన్నాయి. దీంతో ప్రజలు నాటి బాబు పాలనను నేటి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారు. ఇంటి ముందుకే వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు. మార్కాపురం జిల్లా ఆసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ కళాశాల పనులు జోరుగా సాగుతున్నాయి. కిడ్నీ బాధితులకు కోసం రీసెర్చ్ సెంటర్ కూడా మంజూరు చేశారు.

యర్రగొండపాలెం అంటే అభిమానం

యర్రగొండపాలెం నియోజకవర్గంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక అభిమానం.. ఎక్కువగా గిరిజనులు ఉండడంతో నియోజకవర్గంలోని పెద్దదోర్నాలలో 50 కోట్ల రూపాయలతో గిరిజన సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను మంజూరు చేశారు. ఇక నియోజకవర్గంలోని పుల్లలచెరువులో శాశ్వతంగా తాగు నీటి సమస్యను నివారించేందుకు వెలిగొండ ప్రాజెక్టు కాలువ ఎక్స్‌టెన్షన్, టీ5కు రూ.82 కోట్లు కేటాయించారు. దీంతో పాటు గిద్దలూరు నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ వ్యవసాయ ల్యాబ్‌ను మంజూరు చేయడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిధులు కేటాయించారు.

ఇది కదా అభివృద్ధి

- మెడికల్ కాలేజీ నిర్మాణం, వైద్యశాలల అభివృద్ధికి రూ. 482 కోట్ల కేటాయింపు
- మార్కాపురంలో షాదీఖానా నిర్మాణానికి రూ. 2 కోట్లు
- తాగునీటి సమస్య నివారణకు, పట్టణానికి రూ. 22.40 కోట్లు
- పొదిలి పెద్దచెరువు అభివృద్ధికి రూ. 50.13 కోట్లు
- 3 సబ్‌స్టేషన్ల నిర్మాణానికి రూ. 9.50 కోట్లు
- చెన్నకేశవస్వామి రాజగోపురాల నిర్మాణానికి రూ. 2 కోట్లు
- నాడు-నేడు ఫేజ్ -1, 2 లో పాఠశాల అభివృద్ధికి రూ. 48 కోట్లు
- ఆర్‌అండ్‌బీ పరిధిలో రోడ్లు, మరమ్మతులు,



నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల

ఎన్‌డీబీ వర్కులకు రూ. 22 కోట్లు
- పంచాయతీరాజ్ పరిధిలో సచివాలయాలు, సచివాలయ భవనాలు, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, బీటీ రోడ్ల ఏర్పాట్లకు, మరమ్మతులకు రూ. 150 కోట్లు
- వాటర్‌గ్రిడ్, ఇంటెక్ వెల్ ట్యాంక్ నిర్మాణానికి జల జీవన్ మిషన్ కింద తాగునీటికి రూ.720 కోట్లు
- నియోజకవర్గంలోని మార్కాపురం టౌన్, రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల పరిధిలో - 16 వేల మందికి ఇంటి పట్టాలు, నిర్మాణాలు
- తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు వద్ద ఏపీఐఐసీకి 120 ఎకరాల కేటాయింపు
- కలుజువ్వలపాడు దగ్గర రూ. 5 కోట్లతో మిల్లెట్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు
- మార్కాపురంలో అంబేడ్కర్ భవన్‌కు రూ.40 లక్షలు మంజూరు
- మార్కాపురంలో బీసీ భవన్‌కు రూ. 40 లక్షలు మంజూరు
- పొదిలి మెయిన్ రోడ్డు వెడల్పు, డ్రైన్స్, కాలువలు, డివైడర్ల ఏర్పాటుకు రూ. 11 కోట్లు మంజూరు.

ఇలా నాలుగేళ్లలో మొత్తం రూ.1525 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి శరవేగంగా సాగుతోంది.

కనిగిరిలో టీడీపీ

- రగులుతున్న కొత్త, పాత గ్రూపులు
- అధినేత వద్ద తేల్చుకోనున్న సీనియర్లు

కనిగిరి రూరల్: కనిగిరి టీడీపీలో పాత, కొత్త మంటలు నివురుగప్పిన నిప్పులా రగులుతున్నాయి. టీడీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నియోజకవర్గంలో టీడీపీలో పాత, కొత్త నేతల మధ్య అంతర్గత పోరు నడుస్తూనే ఉంది. అయితే లోకేష్ పాదయాత్రకు ముందుకు మంటలు రగలడంతో పార్టీ జిల్లా నాయకత్వం జోక్యం చేసుకుని సర్దుబాటు చేశారు. అది తాత్కాలికంగానే ఉండిపోయింది. ఇటీవల పట్టణంలో జరిగిన తిరునాళ్లలో కూడా పాత, కొత్త (ఉగ్ర సేనా) నేతల మధ్య చిచ్చు రగిలింది. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడి సమక్షంలోనే పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న టీడీపీ సీనియర్ నాయకుడ్ని ఉగ్రసేనా నాయకులు అవమాన పర్చినట్లు నియోజకవర్గంలో చర్చ గుప్పుమంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రెండు వర్గాల మధ్య అంతర్గత పోరు ఉంది. కనిగిరి పట్టణంలో ప్రస్తుతం మూడు గ్రూపులు ఉండగా, కనిగిరి మండలంలో రెండు గ్రూపులున్నాయి. పీసీపల్లి, హెచ్‌ఎంపాడు, సీఎస్‌పురం, వెలిగండ్ల, పామూరు మండలాల్లో రెండు గ్రూపులున్నాయి. పార్టీ పదవుల్లోనూ ఉగ్ర తన మనుషులకే ఇస్తున్నారని సీనియర్లు గుర్రుగా ఉన్నారు.

చంద్రబాబు రాకతో..

ఇప్పటి వరకు కనీసం తమకు గౌరవం ప్రాధాన్యత ఇవ్వడం లేదని.. ఉగ్ర సేన దూకుడుకు తాము తట్టుకోలేక పోతున్నామని.. కనీసం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా దూరంగా ఉన్న కొందరు టీడీపీ నేతలు చంద్రబాబునాయుడు రాకతో కాడి ఎత్తుకున్నారు. పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్నాం.. కనీసం ప్రోటోకాల్ ప్రకారం, లేదా సామాజిక వర్గం ప్రకారం అయినా తన ఫొటోలను ఫ్లెక్సీల్లో వేయలేదని ఓ సీనియర్ నేత వాపోయారు. పార్టీ అధినేత చంద్రబాబు వస్తుండటంతో పార్టీ సీనియర్ నేతలంతా దింపిన కాడిని ఎత్తుకుని అప్పటికప్పుడు ఫ్లెక్సీలను వేయించారు. అవకాశం వస్తే చంద్రబాబు తమ వాదన వినిపించేందుకు కొందరు సీనియర్ నేతలు సిద్ధమవుతున్నారు. కనిగిరిపై పూర్తిగా తెలుసుకునేందుకు చంద్రబాబు రాత్రి పట్టణంలోనే బసచేస్తున్నారని తెలిసింది. పార్టీ శ్రేణులతో అధినేత చంద్రబాబు సమావేశం ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అధినేత వద్దే తేల్చుకునేందుకు పార్టీ సీనియర్ నేతలు సిద్ధమైనట్టు తెలిసింది.

వెలిగొండపై నాడు ఇలా...

2014 నుంచి 19 వరకు వెలిగొండ బడ్జెట్

2014 - 15లో	రూ. 76.58 కోట్లు
2015 - 16లో	రూ. 153.89 కోట్లు
2016 - 17లో	రూ. 200 కోట్లు
2017 - 18లో	రూ. 200 కోట్లు
2018 -19లో	రూ. 334.05 కోట్లు కేటాయించారు.

ఈ విధంగా బడ్జెట్ కేటాయించనప్పటికీ 2014 - 18 మధ్య రూ. 600 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు.



వైఎస్సార్‌సీపీ హయాంలో

ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు దాదాపు రూ.5,950 కోట్లను ఖర్చు చేసింది. రెండో దశ పనుల కోసం రూ.8052.10 కోట్ల పరిపాలన అనుమతులిచ్చింది. ప్రాజెక్టు నిర్మాణం, భూ సేకరణ, పునరావాసం, అటవీ భూముల కోసం ఖర్చు చేస్తు వస్తున్నారు. గత ఏడాది రూ. 856.15 కోట్ల బడ్జెట్ ఇచ్చారు. రెండో టన్నెల్ పనులు త్వరలో పూర్తి కానున్నాయి.

వేగంగా పునరావాస పనులు

ముంపు గ్రామాలైన కలనూతల వారికి ఇడుపూరు - 1, 2లో, గుండంచెర్ల నిర్వాసితులకు తోకపల్లి వద్ద, సుంకేసుల గ్రామస్తులకు గొగులదిన్నె వద్ద, గొట్టిపడియ, అక్కచెరువు గ్రామస్తులకు వేములకోట వద్ద, సాయిరాంనగర్, రామలింగేశ్వరపురం వాసులకు ఓందుట్ల వద్ద పునరావాస పనులు జరుగుతున్నాయి. ఇదే సమయంలో గొట్టిపడియ వద్ద వెలిగొండ నీటిని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గల్లో ప్రజలకు అందించేందుకు ఇన్‌టెక్ ట్యాంక్ పనులు వేగంగా చేస్తున్నారు.

కనిగిరిలో సంక్షేమాభివృద్ధి

- వివిధ సంక్షేమ పథకాల కింద కనిగిరి నియోజకవర్గంలో 2,54,213 మందికి రూ.1382 కోట్ల లబ్ధి చేకూరింది.
- కనిగిరి నియోజవకర్గంలో ప్రత్యేక రెవెన్యూ డివిజన్ ఏర్పాటైంది. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉన్నతాధికారుల వద్దకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా సులువుగా పనులు చేసుకుంటున్నారు.
- రూ.143 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నియోజకవర్గంలో సీసీరోడ్లు, సచివాలయ భవనాలు నిర్మించారు.
- రూ.56 కోట్లతో నాడు- నేడు పథకం కింద పాఠశాలల అభివృద్ధి పనులు.
- రూ. 56 కోట్లతో నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి, మరమ్మతులు
- రూ.586 కోట్లతో జరుగుతున్న జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు
- రూ.129 కోట్లతో మున్సిపాలిటీలో ఇంటింటికీ



శరవేగంగా కనిగిరి టు కలగట్ల రోడ్డు పనులు

నల్లా మంచినీటి పథకం
- రూ.105 కోట్లతో ఆర్‌డబ్ల్యూఎస్ కింద జల్ జీవన్ మిషన్ కింద పనులు
- రూ.122 కోట్లతో కనిగిరి ఓవీ రోడ్డు, కనిగిరి-కలగట్ల రోడ్డు, పీసీపల్లి, మాలకొండ రోడ్డు, మోటుపల్లి రోడ్డు పనులు జరుగుతున్నాయి.
- రూ.1,250 కోట్లతో కనిగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలకు నీటి సరఫరాకు వాటర్ గ్రిడ్ పనులు మంజూరై టెండర్లు పూర్తయ్యాయి. సర్వే పనులు జరుగుతున్నాయి.

మాట తప్పని నేత జగన్‌మోహన్‌రెడ్డి

- మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానం
- ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు చేశాం
- వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో మంత్రి ఆదిమూలపు సురేష్



పింఛన్ల పంపిణీలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: మాట తప్పని నేతగా జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీకి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానంగా చూస్తారని, అందుకే 99 శాతం హామలన్నింటినీ అమలు చేశారన్నారు. రూ.2 వేలు ఉన్న పింఛన్‌ను రూ.3 వేలకు పెంచారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత మొత్తంలో పింఛన్ ఇవ్వడం లేదన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసిన జగన్‌మోహన్ రెడ్డి ఒక్క అవకాశం ఇవ్వమని కోరితే ప్రజలు 151 ఎమ్మెల్యే, 23 ఎంపీ సీట్ల అత్యధిక మెజారిటీతో అధికారం కట్టబెట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచి ఎన్నో రాష్ట్రాల్లో వీటిని అమలు చేసేందుకు సన్నద్ధమవుతాయని తెలిపారు. విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి నాడు-నేడు పనులతో పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు పూర్తిగా మార్చేశారని చెప్పారు. గతంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంట నష్టం వాటిల్లితే కొంత మంది రైతులకే అందించేవారని, కానీ నేడు ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతులకు నష్టపరిహారం అందుతుందన్నారు. 2019లో మండలంలో 7,476 పింఛన్లు ఉండగా నెలకు రూ.1.53 కోట్లు అందించేవారని, ప్రస్తుతం 9,406 పింఛన్లకు రూ.2.80 కోట్లు అందజేస్తున్నామని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా పార్టీలు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా దోచుకో దాచుకో అన్న రీతిలో పాలన సాగించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. రాజకీయాలనేవి ఎన్నికలప్పుడే చేయాలి తప్ప మిగిలిన రోజుల్లో చేయకూడదన్నారు. ఎన్నికలప్పుడే ప్రత్యర్థులమని, మాలో విధానపరమైన మార్పులే తప్ప ఎవరిపైగా ద్వేషాలు లేవని చెప్పారు.

మేమంతా జగనన్న సేవకులం..

నియోజకవర్గంలో ఇన్‌చార్జులు మారుతున్నారని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నారని, నన్ను నాల్గవ కృష్ణుడిగా అభివర్ణించారని విమర్శించారు. మీరు చూడాల్సింది ఎవరు వచ్చారా అన్నది కాదని జగన్‌మోహన్‌రెడ్డినే చూడాలని, మేమంతా జగనన్న సేవకులమని స్పష్టం చేశారు. అనంతరం పెరిగిన పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.1.50 కోట్ల విలువైన రుణాల చెక్కులు అందజేశారు. అంతకుముందు వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి తన అనుచరులతో ఉత్తర బైపాస్ వద్ద మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఘనస్వాగతం పలికి మంత్రి కాన్వాయ్ వెంట ర్యాలీగా వెళ్లారు. జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, మండల ప్రత్యేకాధికారి, మత్స్య శాఖ జేడీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ కట్టా శోభారాణి, సర్పంచ్ వనజ, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ నారదముని, ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, షేక్ పటేల్, ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్ భాషా, కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వలంటీర్లుగా పనిచేసేందుకు ఆహ్వానం

ఒంగోలు: సాధారణ ఎన్నికల్లో వలంటీర్లుగా విధులు నిర్వహించేందుకు 50 ఏళ్ల లోపు వయసు కలిగి ఆసక్తి ఉన్న మాజీ సైనికుల వివరాల జాబితాను తమకు అందజేయాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘ బాధ్యులను కోరుతున్నట్లు జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి రజనీకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారి జాబితా అందించాలని జిల్లా ఎస్పీ, విజయవాడ సైనిక సంక్షేశాఖ కోరారని చెప్పారు. సంఘ బాధ్యులు 10 రోజుల్లో జాబితాను జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయానికి అందించాలని విజ్ఞప్తి చేశారు.

క్లుప్తంగా

రేపు పొన్నలూరులో మంత్రి సురేష్ పర్యటన

పొన్నలూరు: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శని వారం పొన్నలూరులో పర్యటించనున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవర ణంలో వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని ఎం పీడీఓ కల్పన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.3 వేలకు పెంచిన వైఎస్సార్ పింఛన్ కానుక నగ దును మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు.

సదరం స్లాట్ నమోదు షురూ..

ఒంగోలు టౌన్: దివ్యాంగులు సదరం సర్టిఫి కెట్లు తీసుకునేందుకు గాను ప్రభుత్వం గురు వారం నుంచి స్లాట్ విడుదల చేసింది. ఇం దుకు గాను గ్రామ వార్డు సచివాలయాలు, మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అధికా రులు తెలిపారు. స్లాట్లు బుక్ చేసుకున్నవారికి 8వ తేదీ నుంచి అపాయింట్‌మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. ఆయా ప్రభుత్వ వైద్యశాలల్లో ఆర్థోపెడిక్, నేత్ర, చెవి, ముక్కు, గొంతు వైద్యులు, మానసిక విభాగానికి చెందిన వైద్యులు తగిన వైద్య పరీక్షలను నిర్వహించి సదరం ధ్రువీకరణ పత్రాలను జారీ చేయనున్నారు.

చికిత్స పొందుతూ డిజిటల్ అసిస్టెంట్ మృతి

గుడ్లూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడి ఒంగోలులో చికిత్స పొందుతున్న డిజిటల్ అసిస్టెంట్ కీర్తి కృష్ణ(33) గురువారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఉల వపాడుకు చెందిన కీర్తి కృష్ణ మండలంలోని మోచర్ల సచివాలయంలో డిజిటల్ అసిస్టెం ట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం విధులు ముగించుకుని తన బైక్‌పై ఉలవపాడుకు వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి కారు ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయప డ్డాడు. కృష్ణను ఒంగోలుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి పద్మావతి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాదరెడ్డి తెలిపారు.

ఇంటి నుంచే అంధుల ఓటు

- వచ్చే సార్వత్రిక ఎన్నికల నుంచి అవకాశం
- ఎలక్షన్ కమిషన్ నిర్ణయించినట్లు డీఆర్వో శ్రీలత వెల్లడి
- లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఘన నివాళి


లూయీ బ్రెయిలీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీఆర్‌ఓ శ్రీలత

ఒంగోలు అర్బన్: రానున్న సాధారణ ఎన్నికల్లో అంధులు ఇం టి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం ఎన్నికల సంఘం కల్పిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్‌ఓ) ఆర్. శ్రీలత వెల్లడించారు. గురువారం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అర్చన అధ్యక్షతన లూయీ బ్రెయిలీ 215వ జయంతిని కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఆర్‌ఓ హాజరై కలెక్టరేట్ ఎదురుగా ఉన్న బ్రెయిలీ విగ్రహానికి, స్పందన హాల్లో చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ.. లూయీ బ్రెయిలీ అంధుల కోసం ప్రత్యేక లిపి సృష్టించి మంచి భవిష్యత్తు ఉండేలా కృషి చేశారని కొనియాడారు. అంధుల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృ షిని వివరించారు. అంధులకు ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉం టుందని, అందుకే వారు గొప్పగా ఉండగలుగుతారన్నారు. అంధుల అసోసియేషన్ నాయకులు నటరాజు, వెంకటేశ్వ రరెడ్డి, రామ్మోహన్‌రావు, శ్రీనివాసరెడ్డి, చెన్నయ్య మాట్లాడు తూ.. అంధుల సౌకర్యం కోసం 6 ఉక్కలతో లిపిని ఏర్పాటు చేసిన ఆరాధ్య దైవం బ్రెయిలీ అని దాని వలన ఎంతోమంది అంధులు చదువుకోగలుగుతున్నారన్నారు. ఏడీ అర్చన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంధులతో పాటు దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను పారదర్శకంగా అందిస్తూ వారి ఉన్న తికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సునీల్ కన్నా, మెప్మా పీడీ రవికుమార్, సైనిక్ వెల్ఫేర్ అధికారి రజనీకుమారి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ ధనలక్ష్మి, విజిలెన్స్ అధికారి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావుయాదవ్


ఐక్యతను చాటుతున్న బీసీ సంఘాల నేతలు

ఒంగోలు: రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ ఓటర్ల దామాషా ప్రకారం అత్యధిక సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు డిమాండ్ చేశారు. బీసీల మరో స్వాతంత్ర్య పోరాట రథ యాత్ర గురువారం ఒంగోలుకు చేరుకుంది. ఈ సందర్భం గా సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల సుబ్బారావు రథ యాత్రకు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఏ1 ఫంక్షన్ హాల్ వద్ద నుంచి కొత్తపట్నం బస్టాండు, కలెక్టరేట్ సెంటర్ మీదుగా రాంనగర్ పదో లైను వరకు ర్యాలీ సాగింది. అనం తరం బొట్ల సుబ్బారావు కార్యాలయం వద్ద నిర్వహించిన సదస్సులో లాకా వెంగళరావు మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృ ష్ణయ్య బీసీల్లో చైతన్యాన్ని నింపేందుకు, చట్టసభల్లో రిజ ర్వేషన్లు సాధించుకోవాలనే కాంక్షతో ఇచ్ఛాపురం నుంచి యాత్ర చేపట్టినట్లు తెలిపారు. బీసీల కులగణన చేపట్టడం లో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. బీసీ అట్రాసిటీ చట్టాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వాలను కోరుతున్నామ న్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల సుబ్బారావు మాట్లా డుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు 90 అసెంబ్లీ, 13 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీలు పోటీ చేసే చోట ఇతరులను రంగంలోకి దింపితే ఆ పార్టీకి తమ సత్తా చూపుతామని హెచ్చరించారు. బీసీలను చైతన్యం చేసే దిశగా సాగే ఈ యాత్ర ఈనెల 26న మూడు రాష్ట్రాల్లోని బీసీలతో కలిసి తిరుపతిలో నిర్వహించనున్న సభలో ముగి యనుందని రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు, కటారి ప్రసాద్, కుట్టుబోయిన కోటి, నా యీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ధరణికోట లక్ష్మీనారా యణ, మిరియం అంజిబాబు, చావలి సుధాకర్‌తోపాటు పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

10 నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు శిక్షణ

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 10 నుంచి 22వ తేదీ వరకు అండర్–14 బాలుర రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు శిక్షణ ఇవ్వ నున్నట్లు పీడీ బాలగురవయ్య, హెచ్‌ఎం విజయలక్ష్మి తెలి పారు. ఈ మేరకు గురువారం పాఠశాల పీడీ బాలగు రవయ్య, పూర్వ పీడీ రవీంద్రబాబు స్టేట్ ఫిజికల్ ఎడ్యుకే షన్ ఇన్‌స్పెక్టర్ భానుమూర్తిరాజును కలిశారు. గొట్లగట్టులో అండర్–14 బాలుర కబడ్డీ జట్టుకు శిక్షణ ఇచ్చేందుకు సహకారం అందించినందుకు అభినందనలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న జట్టు ఈ నెల 24న జార్ఖండ్‌లో నిర్వ హించనున్న కబడ్డీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతి నిధ్యం వహిస్తుందని పీడీ తెలిపారు.


భానుమూర్తిరాజును సన్మానిస్తున్న పీడీలు

జాతీయ వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రేమసాగర్ సత్తా

- నాలుగో స్థానంలో నిలిచి ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఎంపిక
- ప్రేమసాగర్‌ను అభినందించిన క్రీడాకారులు



చీరాల రూరల్: జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో చీరాల క్రీడాకారుడు దేవరకొండ ప్రేమసాగర్ సత్తాచాటాడు. తన ప్రతిభతో ప్రత్యర్థులను చిత్తుచేసి నాలుగో స్థానంలో నిలిచి రాష్ట్ర ప్రతిభను ఇనుమడిం పజేశాడు. అతని ప్రతిభను గుర్తించిన వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఎంపిక చేసింది. వెయిట్ లిఫ్టింగ్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గతేడాది డిసెంబర్ 28 నుంచి అరుణాచల్‌ప్ర దేశ్‌లోని ఈటానగర్‌లో ఆల్ ఇండియా జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్(బాలికలు, బాలురు, మెన్ అండ్ ఉమెన్) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చీరాల మం డలంలోని బుర్లవారిపాలెం పంచాయతీ సాయికాలనీకి చెందిన దేవరకొండ ప్రవీణ్ కుమారుడు (ఇతడు స్వతహాగా వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు) దేవరకొండ ప్రేమ సాగర్ 81 కేజీల యూత్ విభాగంలో పోటీల్లో పాల్గొన్నాడు. స్నాచ్‌లో 125 కిలోలు బరువు, క్లీన్ అండ్ జర్క్‌లో 150 కేజీలు, ఓవరాల్‌గా 275 కేజీలు బరువు ఎత్తి ఆల్ ఇండియాలో నాలుగో స్థానంలో నిలిచాడు. ప్రేమసాగర్‌ను తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఈనెల 25న ప్రారంభం కానున్న ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక చేసిం ది. పోటీల్లో పాల్గొనేందుకు సహకా రమందించిన రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ టి. దినేష్‌బాబుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బడేటి వెంకట రామయ్యకు, క్రీడా కోచ్ రమేష్‌కు ప్రకాశం జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ పున్నారావు, పలువురు సీనియర్ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

సరికొత్తగా దొనకొండ రైల్వే స్టేషన్

- వేగంగా సాగుతున్న ఆధునికీకరణ పనులు
- మార్చిలోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళిక

దొనకొండ: దొనకొండ రైల్వే స్టేషన్ ముఖ చిత్రం చకచకా మారుతోంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్(ఏబీఎస్ఎస్) కింద ఆధునికీకరించేందుకు గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని దొనకొండ రైల్వే స్టేషన్ కేంద్ర రైల్వే శాఖ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ మంజూరు చేసిన 18 కోట్ల రూపాయల నిధులతో


సీసీ రోడ్డు

స్టేషన్‌లో వివిధ అభివృద్ధి పనులను అధికారులు ప్రారంభించారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు


దొనకొండ రైల్వే స్టేషన్

ప్లాట్‌ఫాంలు మారేందుకు వీలుగా 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, స్టేషన్ ఎదురుగా సేద తీరేందుకు ఆహ్లాదకరమైన పార్కు, పాదచా రులు నడవడానికి సీసీ రోడ్లు, సైడు కాలువలు, వాహనాల స్టాండ్, తాగునీటి సౌకర్యం, లిఫ్ట్, వెయిటింగ్ హాళ్లు, టాయిలెట్లు, దివ్యాంగుల ప్రత్యేక సదుపాయాలకు సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయి. అవసరమైతే అదనపు ప్లాట్‌ఫాం నిర్మించేందుకు అధికారులు ప్రణాళి కలు రూపొందించారు.


స్టేషన్ ఎదురు ఏర్పాటు చేస్తున్న పార్కు

రైల్వే డబ్లింగ్ పనుల పరిశీలన

గిద్దలూరు రూరల్: స్థానిక రైల్వేస్టేషన్‌లో డబ్లింగ్ పనులను కమిషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ ఆఫీసర్ మాదవి గురువారం పరిశీలించారు. గుంటూ రు–గుంతకల్ రైల్వే లైన్ డబ్లింగ్ పనులు గత కొన్ని నెలలుగా వేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా గిద్దలూరు రైల్వేస్టేషన్ నుంచి జగ్గం బొట్ల కృష్ణాపురం వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాక్‌పై ఆమె ప్రత్యేక ట్రాలీలో వెళ్లి పరిశీ లించారు. డబ్లింగ్ పనుల నాణ్యతను తనిఖీ చేశారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం పను


డబ్లింగ్ పనులను పరిశీలించేందుకు వెళ్తున్న రైల్వే సేఫ్టీ ఆఫీసర్ మాదవి

లను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచిం చారు. ఆమె వెంట డీఆర్‌ఎం రామకృష్ణ, పీసీఓ ఎం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ వలలో దర్శి ఎస్సై

- రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రామకృష్ణ



ఎస్సైను పట్టుకున్న ఏసీబీ అధికారులు

దర్శి: ఓ హత్య కేసులో రౌడీషీట్ తొలగించేం దుకు రూ.20 వేలు లంచం తీసుకుంటూ దర్శి ఎస్సై రామకృష్ణ ఏసీబీ అధికారులకు పట్టు బడ్డారు. గురువారం ఉదయం ఈ సంఘటన జరగ్గా.. సాయంత్రం వరకు ఏసీబీ అధికా రులు ఎస్సైని పోలీస్‌స్టేషన్‌లోనే ప్రశ్నించారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు మీడియాకు వివరాలు వెల్లడించారు. 2022లో న్యాయవాది శేషం రమణయ్య, ఆయన సోదరుడు చిన్నరమణయ్యలు హత్య కేసులో నిందితులుగా ఉండడంతో రౌడీషీట్ ఓపెన్ చేశారు. దీంతో రౌడీషీట్ క్లోజ్ చేయాలని వారు హైకోర్టును ఆశ్రయించారు. గతేడాది డిసెంబర్ 23న హైకోర్టులో రిట్ పిటిషన్ ఫైల్ చేయగా.. కౌంటర్ దాఖలు చేయాలని దర్శి ఎస్‌డీపీఓ, ఎస్‌హెచ్‌ఓలను కోర్టు ఆదేశించిం ది. దీనిపై ఎస్పీ నుంచి కూడా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలొచ్చాయి. కౌంటర్ దాఖలు చేయాలని ఇద్దరు నిందితులు ఎస్సైను సంప్ర దించగా.. రూ.20 వేలు ఇస్తే అనుకూలంగా కౌంటర్ ఫైల్ చేస్తానని చెప్పారు. నగదు ఇవ్వడం ఇష్టం లేని రమణయ్యలు ఈ నెల 1న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారుల సూచనల మేరకు గురువారం వారు రూ.20 వేలు ఎస్సైకి ఇచ్చారు. అదే సమయంలో ఏసీబీ అధికారులు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా ఎస్సైని పట్టుకున్నారు. నియోజకవర్గంలో 2021 ఫిబ్రవరి 15న కురిచేడు వీఆర్వో రాజా, 2023 డిసెంబర్ 13న ముండ్లమూరు మం డలం పోలవరం వీఆర్వో రవిశంకర్‌లు ఏసీబీ అధికారులకు చిక్కారు.

బీజేపీ పాలనలో ముస్లింలపై దాడులు

ఒంగోలు టౌన్: దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ముస్లింలపై దాడులు ఎక్కువయ్యాయని, గత తొమ్మిదేళ్లుగా మూకదాడులు కొనసాగుతుం డటం దారుణమని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అఫ్జర్ మండిపడ్డారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో గురువారం జరిగిన ఇన్సాఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసం గించారు. బీజేపీ ప్రభుత్వం ముస్లింలను చిన్న చూపు చూస్తోందని, గతంలో మైనారిటీ విద్యకు 160 కోట్ల రూపాయలు కేటాంచగా ఈ ఏడాది కేవలం 10 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందని విమర్శించారు.

వక్ఫ్ బోర్డు రద్దు చేస్తామంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారని, వెంటనే ఈ ప్రకటనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశం లోని ముస్లింలు ఏ తిండి తినాలో, ఏ దుస్తులు ధరించాలో హుకుం జారీ చేయడం రాజ్యాం



ప్రసంగిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫ్జర్

గాన్ని ఉల్లంఘించడమే అన్నారు. రానున్న ఎన్ని కల్లో ప్రజలు నరేంద్ర మోదీని గద్దె దించి దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. సీఏఏ తెస్తా మంటూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ముస్లింలు ఐక్య పోరాటాల ద్వారా ఇలాంటి కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. దేశంలో మనువాదాన్ని అమలు పరచేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని సీపీఐ జిల్లా కార్య దర్శి ఎంఎల్ నారాయణ విమర్శించారు. సయ్యద్ సర్దార్ అధ్యక్షత వహించిన సమావేశం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ సాలార్, సయ్యద్ యాసిన్, ఎస్కే మౌలాలి పాల్గొన్నారు.